పరిశోధనలు చేసి ఉన్నతస్థానాలకు చేరుకోవాలి

సెంచూరియన్ వీసీ ప్రశాంతకుమార్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు పరిశోధనలు చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నెల్లిమర్ల సెంచూరియన్ వైస్ ఛాన్సలర్ ప్రశాంతకుమార్ మహంతి వెల్లడించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్కాలర్ జె.వి.నరసింహరాజు చేసిన పరిశోధన - ఎలక్ట్రిక్ డిస్చార్జ్ మెషిన్ ఉపయోగించి ఎస్ఎస్630 గ్రేడ్ లోహాలపై చేసిన పరిశోధనకు గాను సోమవారం పిహెచ్.డి ప్రదానం చేశారు. ఐక్యూఏసి డీన్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. ఈ సందర్భంగా ఆయనను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి అభినందించారు.

నిఘా పెంచండి

- సీజర్స్‌పై దృష్టి సారించాలి
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు లావాదేవీలు, రవాణా జరగకుండా నిఘా పెంచాలని వివిధ శాఖల జిల్లా అధికారులను, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. సీజర్స్ పెంచి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. జిల్లా స్థాయి విజిలెన్స్, ఇఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) నోడల్ ఆఫీసర్ల సమావేశాన్ని కలెక్టర్ తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో అన్ని రకాల ప్రలోభాలను అరికట్టడానికి నిఘా పెంచాలని ఆదేశించారు. నగదు, మద్యం, వివిధ రకాల పరికరాలు, వస్తువులు, వస్త్రాలు, ఆభరణాల అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, పరికరాలు, వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. గత ఎన్నికలతో పోలిస్తే, జిల్లాలో ఇప్పటివరకు జరిగిన సీజర్స్‌పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.17.84 లక్షల నగదు, 29,148 లీటర్ల మద్యం, రూ.29.35 లక్షల విలువైన డ్రగ్స్, రూ.10.38 లక్షల విలువైన లోహపరికరాలు,రూ.31.01 లక్షల విలువైన వివిధ రకాల వస్తు సామగ్రి కలిపి మొత్తం సుమారుగా రూ.1,17,32,501 విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీల ను ముమ్మరం చేయాలని, నిఘాను విస్తృతం చేయాలని ఆదేశించారు. ఆర్పీఎఫ్, జిఆర్‌పి సిబ్బంది కూడా అప్రమత్తం కావాలని సూచించారు. ముఖ్యంగా మద్యం విక్రయాలు, అక్రమ రవాణాపై దృష్టి పెట్టాలని సూచిం చారు. మద్యం విక్రయాలు పెరిగిన చోట, కారణాలను ఆరా తీయాల న్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ క్రియాశీలం కావాల్సిన అవసరం ఉందన్నారు. భారీ నగదు లావాదేవీలపై ఆదాయపు పన్ను శాఖాధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి దీపిక, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నోడల్ ఆఫీసర్లు ఏఎస్‌పి అస్మా పర్వీన్, సిపిఓ పి.బాలాజీ, ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ అరుణకుమారి, జెడ్‌పి సిఇఓ కె.శ్రీధర్ రాజా, ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఎన్‌వి రమణ, ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటిండెంట్ డివిజి రాజు, సిజిఎస్‌టి సూపరింటిండెంట్ ఎఎస్ఎల్ శర్మ, ఎస్‌జిఎస్‌టి సూపరిం టిండెంట్ పిబి వల్లి, ఏఎల్‌డిఎం వైడి ప్రత్యూష, ఎఫ్ఆర్ఓ బి.అప్పలరాజు, ఇన్‌కమ్‌టేక్స్ అధికారి జెవి రమణ, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టల దొరలొచ్చి పిట్ట కథలు చెబుతారు.... ఖండించండి..

మంత్రి టీడీపీ చీపురుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పిట్టలదొరలొచ్చి పిట్టకథలు చెబుతారని వాటిని తీవ్రంగా ఖండించాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక నటరాజ్ రెసిడెన్స్ నందు జరిగిన చీపురుపల్లి నియోజకవర్గ క్లస్టర్. పోలింగ్ బూత్‌సభ్యులు. నియోజకవర్గ మండలస్థాయి నాయకుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే చీపురుపల్లి తాలూకా దారుణ మైన ప్రాంతమని, దేశంలోనే ఇలాంటి థార్ ఎడారి ప్రాంతాలను తలపించే తాలూకాలు 37 ఉండగా అందులో చీపురుపల్లి ఒకటని అన్నారు అప్పట్లో చీపురుపల్లి ప్రాంతంలో సుమారు ఏడేళ్లకు ఓసారి పంటలు పండేవనిన్నారు. 100 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో గరివిడి సేటు వచ్చి ఫెర్రో మాంగనీస్ పరిశ్రమను అలాగే నెల్లిమర్ల ప్రాంతంలో జూట్ ఫ్యాక్టరీని నిర్మించడం వల్ల ఈ ప్రాంతంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణస్థాయి మెరుగుపడిందని అన్నారు ఎన్టీ రామారావు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 100 కోట్ల వ్యయంతో 100 కోట్ల రాష్ట్ర బడ్జెట్ 3700 కోట్లు ఉండగా నేడు అది 2,70, వేల కోట్లకు చేరిందన్నారు 12 వేల కోట్ల రాబడి వచ్చిన వాణిజ్య శాఖకు మంత్రిగా పనిచేశానన్నారు. రాష్ట్రంలో డమ్మాడుస్‌లు కొట్టేవారికి తమ్మినేని సీతారాం బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తారని ఆయన ఎద్దేవా చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో పిట్ట కథలు చెప్పే పిట్టల దొరలు ముగ్గురున్నారని అన్నారు. పండగలో గ్రామా ల్లోకి కర్రల తుపాకీ పట్టుకొని పిట్టల దొరలు వస్తూ పెట్టకథలు చెబుతుంటారని వారు తెచ్చే కర్రల తుపాకీ పేలదు, విరిగిపోద్దని అన్నారు. పిట్టలదొరల మాదిరిగా వైసీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి అదిచేస్తాం ఇది చేస్తాం అది చేశాం ఇదిచేశాం అని పిట్ట కథలు చెబుతూ ఓటర్లను మభ్యపెట్టడానికి మరోసారి ప్రయత్నాలు చేస్తుంటారని దాన్ని ఖండించాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు పైల బలరాం తాడే సన్యాసి నాయుడు వెన్నె సన్యాసినాయుడు సారీ పాక సురేష్ బాలాగం వెంకట్రావు దన్నాన రామచంద్రుడు దన్నాన సూరప్ప నాయుడు ఆరతి సాహూ సబ్బి సోనియా జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ముల్లోకాలనేలే నూకాలమ్మ దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక కర్రల మార్కెట్లో వేంచేసి ఉన్న నూకాలమ్మవారి 66వ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. కోలగట్ల రాకను పురస్కరించుకుని ఆలయ మర్యా దలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రార్థించారు. అనంతరం మీడియాతో నూకాలమ్మ యువజన సంఘం అధ్యక్షుడు యడ్ల రాజేష్, మాజీ కౌన్సిలర్ చాట్ల భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉగాది సమయంలో నూకాలమ్మవారి వార్షికోత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 66 ఏళ్ల క్రితం కర్రల మార్కెట్లో వేంచేసిన నూకాలమ్మ భక్తుల ఆదరాభిమానాలతో ప్రతి ఏడాది ఘనంగా ఉత్సవాల జరుపుకుంటుందన్నారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు అవుతున్నారన్నారు. అలాగే ఆమె యొక్క కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరి పైన ఉండి ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ యువజన సేవా సంఘం అధ్యక్షుడు యడ్ల రాంబాబు పాల్గొన్నారు.

104 మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర-బాడంగి: బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వారు బాడంగి మండలం, గొల్లది గ్రామంలో జరిపిన దాడులలో ఆనందరావు వద్ద 104 మద్యం సీసాలు సోమవారం పట్టు కున్నారు. మోటారు సైకిల్ పై.వాటిని తీసుకెళ్తూ పట్టుకున్నామని ఇన్స్పెక్టర్ బి.వి.మురళీధర్ తెలిపారు..అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరై పరిచి, రిమాండ్ కు పంపడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్.వి.రామరావు, ఎల్.తిరుపతిరావు, సిబ్బంధి హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇన్ని మద్యం బాటిళ్లు పట్టుకొని వెళ్తున్నారు .వీరికి ప్రభుత్వ మద్యం షాపుల నుంచి మద్యం రాకపోతే ఎక్కడి నుంచి వస్తుంది అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులతో పాటు ప్రభుత్వ మద్యం షాపుల్లో పని చేసే వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సమన్వయంతో పనిచేయాలి : కొండపల్లి



విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరంలో బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి కలి శెట్టి అప్పలనాయుడు ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్ని కిలో మూడు పార్టీలు కలసి సమన్వయంతో కొత్త ఓటర్లను గుర్తించడం వేరే చోట నివసించే ఓటర్లను గుర్తించడం చేయాలని అలాగే భారీ బహిరంగ సభలు నిర్వహణ సమన్వయంతో చేయాలని సామాజిక మాధ్యమాల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలని న్యాయ పరంగా సమస్యలు పరిష్కారం కోసం న్యాయవాదులను అందుబాటులో ఉంచుకోవాలని ఇలాంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు జనసేన నుండి పిఎసి సభ్యురాలు పడాల అరుణ సమన్వయకర్త మర్రపు సురేష్ మిడతా న రవికుమార్ టిడిపి నుండి పి వి.వి గోపాల రాజు మక్కువ శ్రీధర్ చప్ప చంద్రశేఖర్ అల్లు విజయకుమార్ గంట్యాడ శ్రీదేవి, నియోజకవర్గంలోని టిడిపి జనసేన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటిజం పిల్లలతో ఘనంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఏ.కిడ్స్ కేర్‌లో అటి జం పిల్లలతో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఆటిజం(బుద్ధి మాంధ్యం) చిన్నారులతో తల్లిదండ్రులు పర్యవేక్షణ లో ఉగాది పచ్చడి తయారుచేయించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ ధర్మకర్త, ప్రముఖ సిద్ధాంతి అయిన కర్రీ వెంకట రమణ సిద్ధాంతి హాజరయ్యి , ఉగాది విశిష్టతను తెలియజేసారు. అలాగే అటిజం చిన్నారుల్లో మార్పు తీసుకొచ్చేందుకు వారి తల్లిదండ్రులు మేలుచేసేలా ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయడం అందులో ఇలాంటి వేడుకలు నిర్వహించడం శుభపరిణామం అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా అటిజం చిన్నారులు పట్ల మరింత ప్రేమ, శ్రద్ధ కనబర్చాలి అని విజ్ఞప్తి చేశారు.అనంతరం సంస్థ సి.ఈ.ఓ. ఎన్. పవన్ కుమార్ మాట్లాడుతూ అటిజం చిన్నారులు ప్రవర్తన, వారిలో ఉన్న భయాలు పోగొట్టి, వారికి మానసిక ఉల్లసం కలుగజేసేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కర్రీ వెంకట రమణ సిద్ధాంతి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్రీ వెంకట రమణ సిద్ధాంతి అటిజం పిల్లలు, వారి తల్లిదండ్రులుకి వేద ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత జగన్నాథ రావు, వెంకట పద్మ, హేమ, శశికళ, ప్రతిమ, వినిలా, యమున, ప్రసన్న, వాసు, సుప్రియ, కావ్య, మోహన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపీ చేరికలు

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గం బాడంగి మండలం వీరసాగరం గ్రామము నుండి సుమారుగా 60 కుటుంబాలు చల్ల.శ్రీను ,మాజీ ఎంపీటీసీ మరిపి శంకరరావు, గొర్లి.తౌడు, గండి శ్రీకాంత్ వంగపండు గోపాలరావు ల ప్రోద్బలంతో సోమవారం బొబ్బిలి కోటలోకి వచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన సమక్షంలో బాడంగి మండల మండలపార్టీ అధ్యక్షులు తెంటు.రవిబాబు ,క్లస్టర్ ఇంచార్జ్ లచ్చుపతుల సత్యం, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధనాయుడు, తెంటువలస సర్పంచ్ తెంటు చిరంజీవిరావు, కన్వీనర్ కొల్లి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారికి జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన తెలుగు దేశంపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ విజయానికి సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే గా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో గొర్లి త్రినాధ, నడిమింటి సత్యవతి డోకల సత్యవతమ్మ, మడక పోలినాయుడు, పెంట పెదపోలిశెట్టి, యజ్జల అప్పారావు అల్లబోయిన సింహాచలం తదితరులు ఉన్నారు.

వ్యాపార వాణిజ్యాలకు విచ్చలవిడిగా గ్యాస్ సిలిండర్లు వినియోగం

విశాలాంధ్ర-బొబ్బిలి: ఇంటి అవసరాలకు వినియోగించే హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య వ్యాపార వినియోగానికి కొంతమంది హోటల్ యాజమాన్యాలు వినియోగిస్తున్నా సంబంధిత సివిల్ సప్లై అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మంజూరుచేసిన గ్యాస్ కనెక్షన్లు సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలుచేసి వారి పేరునే గ్యాస్ సిలిండర్లు సరఫరా కార్యాలయంలో విడిపించుకుని బయట వ్యాపారస్తులకు ఒక్కొక్క గ్యాస్ బండ పైన రూ.300 నుండి రూ. 500లకు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అనేక హోటల్లో భోజనశాలను ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. ఇంటికి వినియోగించవలసిన గ్యాస్ బండలు.బొబ్బిలి పట్టణంలో బహిరంగంగా మార్కెట్లో ఓ జిలేబి షాపు వద్ద ఉండడం చూసినా ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హెచ్.పీ గ్యాస్ కంపెనీ ఏజెన్సీ యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా ఇంటికి పంపిణీ చేయవలసిన గ్యాస్ బండలను పబ్లిక్ గా మార్కెట్లో హెూటల్స్, జిలేబి షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టీ షాపులు, పానీ పూరి బండ్లు, స్వీట్ షాపులు, తదితర వ్యాపారాల నిర్వాహకులకు ఇంటికివినియోగించవలసిన గ్యాస్ బండలను ఏ విధంగా హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్నారో ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని పట్టణ మండల ప్రజలు సంబంధిత అధికారులు కోరుతున్నారు. ..

తామంతా జగనన్న వెంటే ...!

విశాలాంధ్ర-భోగాపురం : మేమంతా జగనన్న వెంటే ఉంటామని వాలంటీర్లు అంటు న్నారు. ఇప్పటికే సవరవిల్లి సచివాలయ వాలంటీర్లు రాజీ నామా చేసిన విషయం తెలిసిందే. వారి బాటలోనే మండలంలో గుడివాడ సచివాలయ పరిధిలో 18 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఎన్నికల విధులతో పాటు ప్రభుత్వ పథకాల పంపిణీలో పాల్గొనొద్దంటూ ఈసీ ఆదేశాలు జారీచేయడంతో వాలం టీర్లు రాజీనామా చేస్తున్నారు. వాలంటీర్లు విపక్ష నేతల వైఖరితో మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. గత 5 ఏళ్లుగా నిస్వార్ధంగా ప్రజలకు శక్తికి మించి సేవలు అందించి అందరి మనసులు గెలుచుకున్నామని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ లను మళ్లీ గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం తథ్యం అని, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. గెలిచిన తరువాత మళ్ళీ తామె వాలంటీర్లుగా వచ్చి అందరికి సేవలందిస్తామని పేర్కొన్నారు.

టీడీపీ అధిష్టానం హామీ మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుంచి తప్పకున్నా...

- ప్రభుత్వం ఏర్పడ్డాక తాను చెప్పిన నాలుగు మంచి పనులకు హామీ
- యువనేత గొంప క్రిష్ణ ప్రకటన

విశాలాంధ్ర-శృంగవరపు కోట: తెలుగుదేశం అధిష్టానం ఇచ్చిన పక్కా హామీ మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుంచి విరమించు కుంటున్నానని యువనేత గొంప క్రిష్ణ ప్రకటించారు. ఎస్.కోట నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ గెలుపునకు పనిచేస్తానని తన వెంట నడుస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో గొంప వెల్లడించారు. ఎస్.కోటలోని గొంప కార్యాల యంలో అతని వెంట నడుస్తున్న నాయకులతో సోమవారం సాయంత్రం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోపు ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో కలపాలని తాను పెట్టిన కండిషన్ ఒప్పుకున్నారు. అలాగే రైవాడ, తాటిపూడి జలాశయాల నీటిని తాగునీటికి ప్రాధాన్యత ఇస్తారని, అయితే సుజల ప్రవంతి త్వరగా పూర్తిచేసి 3 సంవత్సరాల లోపు రైవాడ, తాటిపూడి జలాశయాల నీటిని ఈ ప్రాంత భూముల సాగుకు కేటాయించాలని సూచించా. అలాగే 5వేల మంది యువతకు ఉద్యోగం వచ్చేలా ఎస్.కోట ప్రాంతంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరితే లోకేష్ తప్పనిసరిగా చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇక ప్రభుత్వం ఏర్పడ్డాక 2వేల మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరితే తప్పనిసరిగా చేస్తామని అధిష్టానం తెలిపిందని గొంప స్పష్టం చేశారు.

- ఇక్కడ ఎమ్మెల్యే ఉన్నా మనకు తగిన ప్రాధాన్యత ఇస్తామని భరోసా..

కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డాక టీడీపీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ మనకు తగిన ప్రాధాన్యత ఇస్తామని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, టీడీపీ అధిష్టానం హామీ ఇచ్చారన్నారు. అలాగే ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా ఉన్న వారి గెలుపునకు పని చేయమని అడిగారు. నా వెంట ఉన్న క్యాడర్, ప్రజలను దృష్టిలో పెట్టుకుని అధిష్టానం ఇచ్చిన హామీలకి కట్టుబడి నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయకుండా నిర్ణయం తీసుకున్నా. వారి గెలుపునకు అవిశ్రాంతంగా పాటుపడతా అని గొంప క్రిష్ణ ప్రకటించారు. ఎన్నికలు ముగిసి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర స్థాయిలో క్యాబినెట్ హెూదా పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. నా వెంట ఉన్న క్యాడర్ ను కాపాడుకునేందుకు ఎస్.కోటలో సొంత ఇంటి నిర్మాణం చేసి ఇక్కడే ఉంటా. పార్టీ కార్యాలయం కూడా ఇక్కడే ఉంటుంది. సేవా కార్యక్రమాలు కూడా కొనసాగిస్తా అని యువనేత గొంప క్రిష్ణ హామీ ఇచ్చారు. నా వెనుక నడిచిన క్యాడర్ అంతా టీడీపీ అభ్యర్థులు గెలుపుకోసం సైకిల్ గుర్తుపై ఓట్లు వేయించి గెలిపించాలని గొంప క్రిష్ణ అభ్యర్థించారు.

- క్యాడర్, ప్రజల భవిష్యత్తుకై పోటీ నుండి వైదొలిగా..

కేవలం నా వెంట నడుస్తున్న క్యాడర్, ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని పోటీ నుంచి వైదొలిగా. అంతేకానీ నేను డబ్బులకు అమ్ముడుపోలేదు. నన్ను కొనే దమ్ము ఎవరికీ లేదు. తిరిగి ఉద్యోగం సంపాదించాలంటే నాకు అరగంట పని అని గొంప క్రిష్ణ తెలియజేశారు. నన్ను నమ్ముకున్న వారందరికీ ఎల్లవేళలా అండగా ఉంటానని, చెప్పుడు మాటలను పట్టించుకోవద్దని హితవుపలికారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు లగుడు రవికుమార్, గొంప వెంకటరావు, రెడ్డి పైడిబాబు, గోరవల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, గుమ్మడి భారతి, జుత్తాడ రామసత్యం తదితరులు మీరు తీసుకున్న నిర్ణయాన్ని శిరసా వహిస్తామని వెల్లడించారు. గోరవల్లి రాము మాట్లాడుతూ మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థిని ఆ సమావేశాలకు పిలిచి భరోసా ఇప్పించాలని డిమాండ్ చేశారు. కొంతమంది నారా లోకేష్ ను రప్పించి భరోసా ఇప్పించాలని సమావేశంలో కుండబద్దలు కొట్టారు. ఇక కొంతమంది యువకులు గొంప క్రిష్ణ హఠాత్తుగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుండి విరమించుకోవడం పట్ల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ రాజకీయాలు కోసం మమ్మల్ని బలి పశువులు, చేశారని.. మా గొంతులు కోసేసారని ఆకుల సీతంపేట, బొద్దాం, కలగాడ తదితర గ్రామాల క్యాడర్ తిరుగుబాటు చేశారు. కోళ్లకైతే మద్దతు ఇవ్వమని, ఇంకెవరైన వేరే అభ్యర్థికి మద్దతు ఇచ్చే పరిస్థితి కల్పించారంటు ఆవేదన చెందారు.

అవినీతి రహిత పాలన జగన్‌కే సాధ్యం

గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించిన ఘనత కేవలం జగన్‌మోహనరెడ్డికే దక్కిందని, దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు సాధించారని ఎస్‌కోట ఎమ్మెల్యేకడుబండి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని పావాడ, జాగరం, లక్ష్మీపురం గ్రామాలలో గ్రామ సందర్శన పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలోని దేవాలయాలలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్ళి జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. జగన్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డా యన్నారు. ఎన్నికలు రావడంతో కల్లబొల్లి మాటలు చెపుతూ టీడీపీ నేతలు వస్తారని వారికి తగిన సమాధానం చెప్పాలని కోరారు. ఎస్‌కోట ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ఈప్రచారంలో మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవికుమార్, జెడ్‌పిటిసి గొర్లె సరయుతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

కోడిపందాలపై దాడి : ఇద్దరు వ్యక్తులు అరెస్టు

వల్లంపూడి ఎస్సై రాజేష్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామంలో గల రాతి క్రషర్ల సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందాలపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేశారని వల్లంపూడి ఎస్ఐ కే. రాజేష్ తెలిపారు. వావిలపాడు రాతిక్రసర్ల సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నిఘా పెట్టి దాడి చేసి రెండు కోడిపుంజులతో పాటు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో వల్లంపూడి సిబ్బంది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరగంటలో కేసు నమోదు

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశం

ఎఫ్ఎస్‌టి బృందాల పనితీరుపై ఆగ్రహం

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలపై అరగంటలో కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేయాలన్నారు. ఎట్టిపరిస్థితిలోనూ జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులతో కలెక్టరేట్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎస్‌టి ల పనితీరును సమీక్షించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి సుమారు 22 రోజులు గడిచిపోయినా, క్షేత్రస్థాయిలో యంత్రాంగం చురుగ్గా లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేవలం ఫిర్యాదు అందితేనే స్పందిస్తున్నారు తప్ప, తమంతట తాము పట్టుకున్న కేసులు దాదాపు లేవని అన్నారు. ఫిర్యాదు వస్తేగానీ స్పందించరా.. అంటూ నిఘా వర్గాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇంతవరకు ఒక్క కేసు కూడా నమోదు చేయని బృందాలను నిలదీశారు., నిర్లిప్తతను విడిచిపెట్టాలని, పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎఫ్ఎస్‌టిలకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఇస్తామని, అప్పటికీ కేసులు నమోదు చేయకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా కోడ్ ఉల్లంఘనలు జరుగుతున్నా, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల సమావేశాల్లో త్రాగునీరు, మజ్జిగ మినహా, ఇంకా ఏది పంచినా, భోజనాలు పెట్టినా కోడ్ ఉల్లంఘన క్రిందే వస్తుందని తెలిపారు. అనధికారికంగా జరుగుతున్న కొనుగోళ్లపైనా దృష్టి సారించాలన్నారు. అలాగని ఎవరిపైన అయినా తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, జిల్లాలో నగదును సీజ్ చేసుకున్న సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఇతర వాహనాలతో పాటు, బస్సులను కూడా విస్తృతంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి బృందాల సభ్యులంతా తనిఖీలకు హాజరు కావాలని అన్నారు. సీజర్స్‌పై దృష్టి పెట్టాలన్నారు. అనవసరంగా ఎవరినీ వేధించవద్దని, తప్పుడు కేసులు పెట్టవద్దని ఎస్‌పి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ అరుణకుమారి, ఎంసిసి నోడల్ ఆఫీసర్ అరుణశ్రీ, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చింతచెట్టు నుంచి జారిపడ్డ మాజీ ఉపసర్పంచ్ మృతి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కొండగంగుపూడి మాజీ ఉప సర్పంచ్ కంబాల బంగారయ్య ఆదివారం కేజీహెచ్ లో మృతి చెందారు. ఈయన మార్చి 16న కొండ గంగపూడి పంచాయితీ పరిధిలోని చిట్టివానిపాలెంలో చింతబొట్టలు దులిపేందుకుగాను చింత చెట్టుఎక్కగా కాలుజారి కిందకు పడిపో వడంతో తలకి బలమైన గాయం తగలడంతో వెంటనే విశాఖ కేజీహెచ్ తరలించగా 22రోజులుగా వైద్యం అంది స్తున్నప్పటికీ మృత్యుతో పోరాడి ఆదివారం తుది శ్వాస విడిచారు. బంగారయ్యకు భార్య ఎర్రయమ్మ, కుమారులు పెంటయ్య, అర్జునులు ఉన్నారు. వీరితోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతిచెందిన బంగారయ్య కుటుంబానికి గ్రామ పెద్దలు సంతాపం తెలియజేశారు.

ఎమ్మెల్సీ భార్య పార్టీ మారితే ... ఎమ్మెల్సీకి నోటీసా..!

- పార్టీ మారిన తాము ఇళ్లలో కూర్చోలే..
- మంత్రి బొత్స ఓటమి భయంతోనే మాపై వ్యాఖ్యలు
- విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ సుధారాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తాను తెలుగుదేశం పార్టీలో చేరా. ఇప్పటికీ నా భర్త ఇందుకూరి రఘురాజు వైఎస్సార్సీపీలోనే కొనసాగుతున్నారు. సీఎంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి కావాలని నా భర్త తిరుమల వరకు పాదయాత్ర చేశారు. నేను పార్టీ మారితే నా భర్తకు నోటీసులు ఇస్తారా? అలాగే పురందేశ్వరి బీజేపీలో ఉంటే ఆమె భర్తకు వేరే పార్టీ టిక్కెట్ ఇవ్వలేదా? ఎవరి మనోభావాలు వారివన్న విషయం మంత్రికి తెలియదా అని వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు ప్రశ్నించారు. ఇదే మంత్రి బొత్స దగ్గరకు పలు మార్లు మేము వెళ్లి ఎమ్మెల్యే కడుబండిని మార్చాలని, ఎమ్మెల్యే కారణంగా క్యాడర్ పడుతున్న ఇబ్బందులు తెలిపితే పార్టీలో ఉంటే ఉండండి..లేదా పొండి అంటూ మాపై విసుక్కోలేదా అన్నారు. శృంగవరపుకోట మండల కేంద్రంలో గల వైస్ ఎంపీపీ స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకూరి సుధారాణి మాట్లాడుతూ ఆదివారం శిరికి కన్వెన్షన్ హాల్లో వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలకు వైస్ ఎంపీపీ సుధారాణి కౌంటర్ ఇచ్చారు. సొంత కుటుంబం గౌరవం ఒకటి పక్క వాళ్ళ కుటుంబం గౌరవం వేరొకటా సొంత తమ్ముడే బొత్స లక్షణరావు బొత్స సత్యనారాయణ ఓడిస్తానని చాలాసార్లు అన్నారు. ఇదే విషయం పేపర్లలో.. టీవీల్లో వచ్చిందన్నారు. బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ లక్ష్మి విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న తరుణంలో మంత్రి బొత్స శృంగవరపుకోట వచ్చి ప్రచారం గురించి సమావేశాలు పెడుతున్నారు. 2004, 2009, 2015, 2019లో జరిగిన ఎన్నికల్లో ఈ ప్రాంతానికి మంత్రి బొత్స ప్రచారానికి రాలేదని గుర్తు చేశారు. 2024లో జరగనున్న ఎన్నికలకు వచ్చి ప్రతీ నాయకుడు, వార్డ్ మెంబరుకు, మాజీ ఎంపీటీసీలు, జెడ్పిటీసీలకు ఫోన్లు చేసి మరి సమావేశాలు పెడుతున్నారు. ఇది మీ స్వార్ధం కాదా? అని వైస్ ఎంపీపీ సుధారాణి మండిపడ్డారు. ఎమ్మెల్సీ రఘురాజు భార్య పార్టీ మారితే ఎమ్మెల్సీ కి నోటీస్ ఇచ్చారని, దేశ చరిత్రలో ఇలా ఎక్కడైనా జరిగిందా అన్నారు. ఎమ్మెల్సీ రఘురాజుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మేము ముసుగులు వేసుకుని తిరగడం లేదని గౌరవంగా మమ్మల్ని పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారని, పార్టీ విజయానికి కృషి చేస్తామని లోకేష్ కి మాట ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాని మేము ముసుగులు వేసుకుని తిరగలేదని, కండువాలు వేసుకొని తలెత్తుకుని ప్రజల్లో తిరుగుతున్నామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయం పట్టుకోవడంతోనే మంత్రి బొత్స మండలాలు వారీగా సమావేశాలు పెట్టుకుని మాపై లేనిపోని నిందలు మోపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.కోట ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎంపీటీసీ వాకాడ సింహాచలం, నాయకులు కారుకొండ వెంకటరావు, బోజంకి గోవింద, మోపాడ గౌరినాయుడు, చామలాపల్లి బుజ్జి, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరికితోట గ్రామంలో బంగారం చోరీ

విశాలాంధ్ర-రామభద్రపురం : మండలంలోని ఆరికి తోట గ్రామంలో తులమన్నార బంగారం చోరీకి గురైందని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం హరిజన వీదికిచెందిన ఎజ్జల రాంబాబు ఇంటిలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలో ఉన్న బంగారు వస్తువును ఎత్తుకు వెళ్లారని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

జ్యోతిష్య వాస్తురత్న రామారావుకు డాక్టరెట్

సువర్ణ కంకణం బహూకరణ

విశాలాంధ్ర -శృంగవరపుకోట: విజయనగరం జిల్లా శృంగవరపుకోట గ్రామానికి చెందిన గొల్లు రామారావు మా మహామాయా కంపెనీలో పవర్ ప్లాంటులో ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ జ్యోతిష్య వాస్తు శాస్త్రంలో తనదైన ముద్రవేసి జ్యోతిష్య వాస్తు శాస్త్రంలో డాక్టరెట్ మరియు సువర్ణ కంకణం బిరుదును అందుకున్నట్టు సోమవారం తెలియజేశారు. అతి చిన్న వయసులో జ్యోతిష్య వాస్తు శాస్త్రాన్ని అలవర్చుకొని ఎంతోమందికి ఉచిత సేవలు అందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. రాష్ట్ర విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారు రాజమండ్రిలో హోటల్ షెల్టన్ నందు నిర్వహించిన వైధిక జ్యోతిష్య సమ్మేళనం, శ్రీక్రోధి నామ సంవత్సరం ఉగాది పురస్కారాలు ఆదివారం నిర్వహించిన వేడుకలో ధ్రువ రామారావుకు డాక్టరెట్ మరియు సువర్ణ కంకణం బిరుదును అందించారు. ఈ అవార్డులు అందించిన ప్రముఖులు కంచి కామకోటి సర్వజ్ఞ పిఠ అస్థాన సిద్ధాంతి, లక్కవజ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి , దైవజ్ఞ రత్న బహు గ్రంథ రచయిత రాజయోగులు పుచ్ఛ శ్రీనివారరావు, శృంగేరి శంకర మఠం ధర్మాధికారి ఇంద్రకంటి వెంకటగోపాల కృష్ణ శర్మ, బహు గ్రంథ కర్తలు, జ్యోతిష్య మహానుభావులు చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న ధ్రువ రామారావును కుటుంబ సభ్యులు, మిత్రులు శ్రేయోభిలాషులు, సహ ఉద్యోగులు అభినందనలు తెలిపారు..

తహశీల్దార్ లేక కుల, ఆదాయ ధృవీకరణపత్రాల పనులు జరగక ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-తెర్లాం: కార్యాలయంలో తాసిల్దార్ కుర్చీ ఖాళీగా ఉండడంతో ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లకు వచ్చిన విద్యార్థులు వెనుతిరుగుతున్నారు. అలాగే పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కూడా తాసిల్దార్ లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి ఇంటికి వెనుతిరుగుతున్నారు. ఇదేంటి బాబు తాసిల్దార్ కార్యాలయంలో ఎప్పుడూ తాసిల్దార్ ఉండరా అని ప్రజల నుంచి విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. ప్రజలు మండల ఆఫీస్ కి ఏ పనికి రావాలన్నా తాసిల్దార్ కార్యాలయం అవసరం ఉండి వచ్చినా ఫలితం శూన్యమే. పోనీ అతనికి బదులుగా ఎవరికైనా ఇన్చార్జ్ గా ఇవ్వడం లేదు అలాంటప్పుడు ప్రజలకు ఏం పనులు అవుతాయని తాసిల్దార్ కుర్చీలో లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన ప్రజలు విలేకరుల వద్ద వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు దృష్టి పెట్టి ఈ ఖాళీ కుర్చీని బర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కెఎస్ఆర్ పురంలో ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కొత్త శ్రీరంగ రాజపురం గ్రామంలో సోమవారం జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో సిహెచ్ రామారావు పరిశీలించారు పని జరుగుతున్న ప్రదేశంలో నీడ నీరు ప్రథమ చికిత్స పెట్టే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలన్నారు ఉదయం 6 గంటల కు పనిలోకి రావాలని సూచించారు కొలతల ప్రకారం పనిచేసి గిట్టుబాటు ధర పొందాలన్నారు.

ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులతో ఘనంగా ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం పాతబొబ్బిలి ఒకటో వార్డు అంగన్వాడీ కేంద్రంలో ఉగాది సంబరాలు ను సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులతో ఘనంగా ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జాగాన విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో కోలగట్లకు అఖండ విజయాన్ని చేకూర్చాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 49 వ డివిజన్ మెయిన్ రోడ్,గొల్లవీధి నుండి ప్రారంభమైన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ నేతృత్వంలో జన సందోహం నడుమ ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. పలువురు మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన్యాల కృష్ణ మాట్లాడుతూ నగరంలోని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఇది వాస్తవం అని భావిస్తేనే ప్రజలకు ఓటు వేయమని ఆయన కోరడం కోలగట్ల వాస్తవికతకు అర్థం పడుతుందన్నారు. కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, కనుగుల రాజా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజావసరాలను తీర్చారన్నారు. గతంలో గాజులరేగ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉండేదని, అయితే కోలగట్ల పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత తాగు నీటి ఇక్కట్లను పరిష్కరించారని అన్నారు. నగర సుందరీకరణ ఓవైపు, అభివృద్ధి మరోవైపు చేసి చూపించా రన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగితే, స్థానికంగా అభివృద్ధి పాలన కోలగట్ల నేతృ త్వంలో జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు కోలగట్లకు అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్ము మధు, బొడసింగి ఈసు, జామాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధి కోసమే బిసిల డిక్లరేషన్ ...

విశాలాంధ్ర-వంగర : బీసీలకు కూటమి ప్రభుత్వం వల్లనే న్యాయం (సాధికారత) జరుగుతుందని మాజీ ఏఎంసీ చైర్మెన్ పైలవెంకట రమణ, తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు కోండ్రు జగదీశ్ అన్నారు. సోమవారం నాడు మండలంలో కొనంగి పాడు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే బీసీ డిక్లరేషన్ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బీసీ సామాజికవర్గం, జగన్ రెడ్డి ప్రభుత్వం వల్ల పెద్ద మోసానికి గురైందని వారు ఒక ప్రకటనలో వైసీపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ అమలు, దాడుల నుంచి రక్షణ కల్పించేలా చట్టం వంటి తెస్తామన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రధాన అంశాలనుఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. 40 ఏళ్లుగా బీసీలకు అండగా ఉన్న పార్టీ టీడీపీ అన్నారు. బీసీల డీఎన్ఏలోనే తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. బీసీల రుణం తీర్చుకునేందుకే పది సూత్రాలతో బీసీ డిక్లరేషన్ తెచ్చామన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని వారు ప్రకటించారు. బీసీలకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. పీహెచ్‌సీ పించినర్లకు 6 వేలు ఇవ్వ నున్నట్లు వివరించారు. సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామన్నారు. వైసీపీ పాలనలో సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని వారు తీవ్రంగా విమర్శించారు. జగన్ వచ్చాక స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ తగ్గించారని, రేజర్వేషన్ తగ్గించడం వల్ల 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని ధ్వజమెత్తారు. బీసీల కోసం ప్రత్యేక చట్టం తేనున్నట్లు వివరించారు. బీసీల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.రాష్ట్రంలోని పదహారు యూనివర్సిటీల్లో ఒక్కరే బీసీలకిచ్చి, తదితర వాటిలో సీఎం జగన్ సొంత సామాజికవర్గంను నియమించుకు న్నారనివారు మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ రద్దుచేసిన తెలుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పథకాలను తిరిగి పునఃప్రారంభిస్తారని అన్నారు. నెలరోజుల్లో రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందన్నారు. ఈ సమావేశంలో ముందుగా కొనంగిపాడు గ్రామంలో 15 కుటుంబాల వారు వైసీపీపార్టీని వీడి తేదేపాలో చేరారు. వైసీపి పార్టీకి చెందిన గుడివాడ శ్రీను, గుడివాడ రామారావు, గుడివాడ దుర్గందొర, రామకృష్ణ, దుర్గ,శ్రీను దొర, కోరట్ల సాంబమూర్తి, బౌ రోతు రాము,సత్యం తదితరులకు వారు పసుపు ఖండువాలు వేసి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఓటర్లందరూ సైకిల్ గుర్తులపై ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఏఎంసీ చైర్మెన్ పైల వెంకటరమణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు,మాజీ అధ్యక్షులు బెజ్జిపురపుత్రినాద, ఉదయాన మురళీకృష్ణ, లచ్చుబుక్త కృష్ణమూర్తి, ఎలకల దుర్గబాబు, బెజ్జిపురపు రవి, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, సింహా చలం,నర్సింగు,దొర, బెజ్జి పురపు రవి, సింహాచలం,రాంబాబు తదితరు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బయోమెడికల్, ఫోటోనిక్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో అప్లికేషన్స్ సాధ్యమే....

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జెఎన్‌టియు జివి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో సోమవారం ఈ సి ఈ విభాగం ఆధ్వర్యంలో ఐ ఈ ఈ ఈ విద్యార్థులతో కలిసి (ఎస్ టి బి 010124) ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ పేరుతోటి "అతిథి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి రిసోర్స్ పర్సన్ గా హాజరైన డాక్టర్. టీ. శ్రీనివాస్ , ప్రొఫెసర్, ఐ.ఐ.ఎస్.సి బెంగళూరు మాట్లాడుతూ, ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ (పిఎల్‌సి)మార్కెట్ విలువ 2022-2032 సంవత్సరంల మధ్య కాలంలో సిఏజిఆర్ వద్ద 21.5% పెరుగుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. వేగవంతమైన, మరింత శక్తిసామర్థ్య పరికరాలను రూపొందించటానికి ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ల కోసం ప్రాథమిక అప్లికేషన్ ఫైబర్-ఆప్టిక్ కమ్యూనికేషన్ లో ఉంది. అయితే బయోమెడికల్ మరియు ఫోటోనిక్ కంప్యూటింగ్ వంటి ఇతర రంగాలలో అప్లికేషన్స్ కూడా సాధ్యమే అని కూడా అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గా హాజరైనటువంటి డాక్టర్. టీ.శ్రీనివాస్‌ని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ విజయనగరం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకటసుబ్బయ్య , ప్రొఫెసర్ జి.జయసుమ, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ కె. శ్రీకుమార్ ప్రొఫెసర్ కె. బాబులు ,ప్రొఫెసర్ కే సి బి రావు, డాక్టర్. ఆర్. గురునాథ,డాక్టర్. బి. నళిని, డాక్టర్. టి ఎస్ ఎన్.మూర్తి, డాక్టర్. ఎం. హేమ, అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు, ఈసీఈ విభాగానికి చెందిన ఇతర అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార ఏర్పాట్లు పరిశీలించిన ఇప్పిలి అనంతం

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి మండలం, పెరిపి పంచాయతీ కెల్లపాలెం గ్రామంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఏర్పాట్లను చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం సోమవారం పరిశీలించారు. ఈయనతో పాటూ విజయనగరం జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పిటిసి మీసాల వరహాలనాయుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పార్లమెంట్ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొంటారు అని తెలిపారు. కావున పెరిపి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు%రా%. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరగబోవు ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసుకోవాలని కోరారు ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన విధానంలో మార్పు రావాలన్న, వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెంది మహిళలు సమాజంలో గౌరవ ప్రాధంగా జీవించాలన్న, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువు కొని వారి జీవన విధానం లో మార్పు రావాలన్న ఈ రాష్ట్రంలో అవ్వా తాతలు, వికలాంగులు,వితంతువు లుకు మళ్ళీ వాలంటీర్ ల ద్వారా ఇంటి ఇంటికి పెన్షన్ లు తీసుకుని వచ్చి ఇవ్వాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చెయ్యాలని కోరారు, ప్రజలు అందరూ ప్రజా సంక్షేమ పాలన అందించిన జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని కోరారు, ఈ దేశం లో ఏ రాష్ట్రంలో లేని విదంగా అవ్వా తాతలకి, వికలాంగులకు,వితంతువులకు పెన్షన్ డబ్బులు ఇంటికి వాలంటీర్ వ్యవస్థ తీసుకుని వెళ్లి ఇస్తుంటే, వాళ్ళ మీద చంద్రబాబు నాయుడు, వాళ్ళ తొత్తులు ఎలక్షన్ కమిషన్ కి కంప్లెయింట్ పెట్టి వాలంటీర్ వ్యవస్థను ఇంటి ఇంటికి పెన్షన్ లు పంపిణీ ని అడ్డుకున్న దూర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు, మళ్ళీ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే జులై నెల నుంచి ఇంటి ఇంటికి వాలంటీర్ ల ద్వారా పెన్షన్ లు పంపిస్తామని తెలిపారు. ఈ రాష్ట్రం లో అవినీతి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు, అలాగే చీపురుపల్లి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి న బొత్స సత్యన్నారాయణ గారిని ఎమ్మెల్యేగా, ఎప్పుడు అందుబాటులో ప్రజల్లో కలిసి నిత్యం ప్రజల్లో ఉన్నటువంటి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ని ఎంపీ గా గెలిపించాలని కోరారు,ఇప్పుడు చీపురుపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాతర కు వచ్చే సర్కస్ కంపెనీ లాంటి వారు అని ఎన్నికలు అయిన మరుసటి రోజు ప్రజలకు మరి కనిపించరు అని టెంట్లు ఎత్తేసి మళ్ళీ వాళ్ళ ప్రాంతాలకి వెళ్లి పోతారు,పదువులు వున్న లేక పోయిన కరోనా లాంటి కష్ట సమయంలో కూడా ప్రజలకు అన్ని విధాలాగా అండగా వున్నది మంత్రి బొత్స సత్యనారాయణ గారు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ నిత్యం ప్రజల కష్ట సుఖాల్లో అండగా అందుబాటులో వుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం,జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, పెరిపి సర్పంచ్ కోరాడ పృథ్వీ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ కోరాడ నారాయణరావు, ఎంపీటీసీ కర్ణం చిన్నంనాయుడు, లెంకా రాజారావు, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొంతు తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ మొండేటి కిషోర్, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనూకాలమ్మ అమ్మవారి పండుగ

విశాలాంధ్ర -శృంగవరపుకోట : మండలంలో ఎస్.కోట, పోతనాపల్లి, గౌరీపురం గ్రామాల్లో శ్రీనూకాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పసుపు కుంకు మతో పాటు చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్.కోటలోని శ్రీనూకాలమ్మ అమ్మవారి ఆలయానికి మళ్ల గణేష్ ఇంటి నుండి ఘటాన్ని గణేష్ తలపై మోసుకుంటు మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ భక్తులు, పెద్దలు తోడ్కొని ఆలయానికి వెళ్లారు. అమ్మవారి పండుగను పురస్కరించుకుని డాన్స్ బేబి డాన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు పిండివంటలు సమర్పించారు. ఎస్.కోట ఆలయం వద్ద మళ్ల గణేష్ చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేపట్టారు.

ఫించన్ తో జీవనం సాగిస్తున్న వృద్ధురాలికి విద్యుత్ బిల్లు షాక్

విశాలాంధ్ర -నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో పింఛనుతో జీవనం సాగిస్తున్న సతివాడ రాములమ్మకి విద్యుత్ బిల్లు షాకిచ్చింది. సర్వీసు నెంబరు 759కి నెల బిల్లు రూ.44718 వచ్చింది. సోమవారం రీడింగ్ సిబ్బంది రాములమ్మ కొడుకు కాంతరావుకి బిల్లు అందజేశారు. దీంతో ఆయన బిల్లు చూసి ఆశ్చర్య పోయారు. వెంటనే సచివాలయానికి వెళ్లి బిల్లుకోసం వివరించగా విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లాలని సలహా ఇచ్చారు. రెండు లైట్లు, ఒక ఫ్యాన్ ఉన్న ఇంటికి ఇంత బిల్లు రావడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సమసిన గ్రూపుల గోల... టీడీపీకి దక్కనున్న పూర్వవైభవం

ఏకతాటిపైకి వంగర దేశం నాయకులు

విశాలాంధ్ర-వంగర: తెలుగుదేశం పార్టీ నాయకులు ఏకతాటిపైకి రావటం తో మండలంలో తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవం క కనిపిస్తుంది. గత కొన్నేల్లుగా మండలంలోని మాజీ ఏఎంసీ చైర్మెన్, మాజీ ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పైల వెంకట రమణ, మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ వాసుదేవరావు నాయుడు, మధ్య వర్గపోరు ఉండేది. రెండు వర్గాలుగా ఉండ టం వల్లపూర్వ వైభవం వచ్చిందని చెప్పక తప్పదు. ఈ మండలం నుంచి మంచి మెజార్టీ ఇవ్వాలని సంకల్పంతో టిడిపి నాయకులు పనిచేస్తున్నారు. నియోజవర్గం లో తెలుగు దేశంపార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అందరూకలిసి ఈ మండలం వరకూ తెలుగుదేశం పార్టీకి మెజార్టీ ఇచ్చి తమ సత్తానుచాటు కోవాలని పట్టుదలతో పనిచేయటానికి సిద్ధపడుతున్నారు.మండలంలో చాలాగ్రమాల్లో అధికార వైసీపీ పార్టీపై వ్యతిరేకత, చాలావరకూ తెలుగు దేశం పార్టీతీర్థంపుచ్చుకోవటం, అంతేకాక కొన్ని గ్రామాల్లో అయితే నూటికి 60అపై శాతం తెలుగుదేశం పార్టీ బలం పుంజుకోవటంకనిపిస్తుంది. మండలంలో29 గ్రామ పంచాయతీలు ఉండగాఇందులో సగానికి పైగా గ్రామ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు అంచనా. మండలంలో వైసీపీ పార్టీకి ఏడెనిమిది పంచాయతీలలో అనుకూలంగా ఇప్పటికి కనిపిస్తున్నాయని అంచనా ప్రకారం తెలుస్తుంది. ఏడెనిమిది పంచాయతీలలో తెలుగుదేశం, వైసీపీపార్టీ మధ్య నువ్వా,నేనా అన్నచందంగా పోటీఉంటుంది. మండలంలో దేశం నాయకులు ఏకమై, అందరూకలసి కట్టు గా పమిచేసేటట్లు రాజాం నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ అభ్యర్థి కోండ్రుమురళీ ప్రత్యేక దృష్టి సారిస్తే, ఇక్కడముఖ్య నాయకులు మనస్ఫూర్తిగా పనిచేసి,వైసీపీ పార్టీవ్యతిరేకతను ఓట్లు రూపంలో మలచుకంటే ఇక్కడ నుంచి తెలుగు దేశం పార్టీకిమంచి మెజార్టీ వస్తుందని పలువురు తెలుగుదేశం నాయకులుచర్చించుకోవడం కనిపిస్తుంది. మరిటిడిపి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకొని అందర్నీ ఓకే దృష్టితో చూసి ఇంకనూ రానున్న రోజుల్లో పనిచేసేటట్లు చూడాలన్నది కొంతమంది టిడిపి అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటికే కోండ్రు మురళీమోహన్ రాజాంనియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఓటర్లను ఆకట్టకునేందుకు సర్వవిదాలుగా గ్రామాల్లో ఓటర్లు ను ఆకట్టుకొనేప్రయత్నాలు చేసి పార్టీ కి కొంత నష్టంగాఉండేది. పార్టీ టిక్కెట్లు కేటాయించే వరకూ దూరంగా ఉండటం వల్ల కార్యకర్తలకు కొంత మేర ఇబ్బందులుపడుతూ వచ్చారు. ప్రస్తుతం ఆ పార్టీ ముఖ్య నాయకులందర్నీ రాజాం నియోజక వర్గతెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ ఒక తాటిపైకి తేవటం వల్ల ఆయనకు అభ్యర్థికి శుభ పరిణామమని చెప్పక తప్పదు. ప్రస్తుతం వంగర మండలంలో తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులు అందరూ కలిసి ఏకతాటి పైకి వచ్చిరాజాం తెలుగు దేశం అభ్యర్థి గెలుపేధ్యేయంగా పనిచేయటానికి నిర్ణయం తీసుకోన్నారు. అభ్యర్థి గెలుపే ధ్యేయంగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ముఖ్య నాయ కులందరూ ఎవరిస్థాయిలో వారుఓటర్లను ఆకర్షించేందుకు సూపర్ సిక్స్, తదితర పథకా కాలను ఓటర్లకు గ్రామాల్లో వివరిస్తున్నారు. దీనికి తోడు మండలంలో శివ్వాం వైసీపీ నాయకులు ఉదయాన మురళీ కృష్ణారావు, అరసాడ గ్రామంలో పట్టున్న మజ్జి వెంకట నాయుడు, రాజులు గుమ్మడ మాజీ సర్పంచ్ వంశీ,కొంత మంది ముఖ్యులు, కొండ కాకరాపల్లి,ఓని అగ్రహారం గ్రామాల నుండి వైసీపీ నాయకులు తెలుగుదేశంలో చేరిన విషయం తెలిసిందే. మండల నాయకులు ఏకం కావటం,చాలా గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు, టిడిపిలో చేరటం, అధికార పార్టీ పై గ్రామాల్లో అసంతృప్తి ఛాయలు కినిపిస్తున్నాయి.